


## 80 శాతం రాయితీతో విత్తనాలు



**కోవూరు,డిసెంబరు 12 ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన తుపాను , భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న నారుమడులకు సంబంధించి రైతులకు 80 శాతం రాయితీతో ఎన్ఎల్ఆర్ 33449, షుగర్‌లెస్ ఆర్ఎన్ఆర్ 15048 విత్తనాలు సరఫరా చేయడం జరుగుతుందని రైతులు దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి తెలిపారు. ఈ మేరకు సోమవారం మండలంలో వరినాట్లు మునిగిన పొలాలను వీఏఏలతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం మండలంలో 2,200 ఎకరాలకు పైగా నీట మునిగి ఉన్నాయని, వీలైనంతవరకు రైతులు ఆ నీటిని తీసివేసేలా ప్రయత్నించాలన్నారు. నీరు పూర్తిగా పొలం నుంచి తీసిన తర్వాత పాముపొడ తెగులు, ఎండాకు తెగులు సోకే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు కార్బండిజమ్ ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఎకరాకు యూరియా 20 కిలోలు, పొటాష్ 10 కిలోలు చొప్పున వేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

## స్పందన అర్జీలకు నిర్ణీత గడవు లోపల పరిష్కరించాలి



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ప్రజల నుంచి వచ్చే స్పందన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నిర్దిష్టమైన గడవు లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో సంయుక్త కలెక్టర్ కూర్మనాథ్, డీఆర్వో సి.వెంకటనారాయణమ్మలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు నిర్ణీత గడవు లోపల పరిష్కరించాలన్నారు.

## పొదలకూరుకు 5వేల వంద పక్కా ఇళ్ళు మంజూరు

**పొదలకూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త** పొదలకూరు మండలంలో నుడా పరిధిలోకి తెచ్చిన తరువాత 5 వేల ఒక్క వంద పక్కా ఇండ్లను పేదలు నేర్మించుకునేందుకు మంజూరు చేయించినట్లు రాష్ట్ర వ్యవసాయశాకామంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరు పక్కా ఇంటిలో నివాసం ఉండాలనే కృతనిశ్చయంతో మండలాన్ని నుడా పరిధిలోనికి తీసుకొని వచ్చామని దీనికై పెద్ద ఎత్తున ఇండ్లను మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ ఇళ్లను లబ్దిదారులు జగనన్న కాలనీలతోపాటు తమ సొంత స్థలాలో సైతం ఇండ్లు నేర్మించుకోవచ్చునని మంత్రి పేర్కున్నారు.గతంలో ఇళ్ళు మంజూరు అయి శిదిలావస్థకు చేరుకున్న ఇంటి యజమానులు సైతం నూతనంగా ఇండ్లను పొంది నిర్మించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు.ఇప్పటి వరకు ఇళ్ల కోసం ధరఖాస్తు చేసుకోని వారు మిగిలిపోయిన వారికి కూడా కొత్తగా మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలం ఇప్పించడంతోపాటు పక్కా ఇళ్ళు మంజూరు చేయించే బాద్యత కూడా తనదేనని మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## పట్టణ అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం యొక్క ప్రణాళిక ఏమిటి



**నెల్లూరు కార్పోరేషన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త** పట్టణ అవసరాలను తీర్చడానికి అటువంటి వనరులన సమీకరించడానికి ప్రభుత్వం యొక్క ప్రణాళికను వివరించమనిరాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్లమెంట్‌లో ప్రశ్నించారు.2036 నాటికి భారతదేశంలో 60 కోట్ల మంది జనాభాలో40 శాతం పట్టణాలలో నివశిస్తారని అన్నారు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం భారతదేశ మౌలిక సదుపాయాలుకు ఫైనాన్సింగ్ అవసరాలు,కమర్షియల్ ఫైనాన్సింగ్ అవసరాలు, కమర్షియల్ ఫైనాన్సింగ్‌కు పరిమితులు పాలసీ చర్య అవకాశాల కోసం భారతదేశానికి యుఎస్ఎస్ 840 బిలియన్లు ( సంవత్సరానికి యుఎస్ఎస్ 55 బిలియన్లు చొప్పున0 తదుపరి పదిహేనేళ్లకు ప్రస్తుతం ఉన్న యుఎస్ఎస్ 10.6 బిలియన్లు నుండి ఏటా నగర మౌలిక సదుపాయాలను పట్టణస్థాయికి పెంచేందుకు అవసరం అవుతుందని దీనిపై ప్రభుత్వం యొక్క అభిప్రాయం తెలియజేయాలని కోరారు.అందుకు స్పందించిన కేంద్రమంత్రి కౌషిల్‌కిషోర్,జాతీయ కమీషన్ జనాభా అంచనాల ప్రకారం ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం 2036 నాటికి దాదాపు 60 కోట్ల మంది (సుమారు 30 శాతం భారతదేశంలోని అంచనా వేసి జనాభాలో) పట్టణ ప్రాంతాల్లో నివసిస్తారని తెలిపారు. వేగవంతమైన పట్టణీకరణతో దేశ ఆర్థిక అవసరాలు పెరుగుతున్నాయి. ప్రాథమిక అవసరాలతో సహా పెరుగుతున్న పట్టణ మౌలిక సదుపాయాల అవసరాలు మరియు ఇతరప్రభుత్వ మరియు ప్రవేట్ ఆర్థిక వనరుల ద్వారా భర్తీ చేయబడిన బడ్జెట్ మద్దతు ద్వారా రవాణాకు నిధులు సమకూరుతున్నాయి. నిధుల అంతరాన్ని తగ్గించడానికి ప్రవేట్ వనరులను పెంచుకోవడం,మునిసిపల్ రుణాలు,పబ్లిక్-ప్రవేట్ పార్ట్నర్‌షిప్‌లతో సహా ఆర్థిక వనరులు రాబోయే సంవత్సరాలలో ముఖ్యమైనవని తెలిపారు.

## కమిషన్లు రాకపోవడంతో గోడలు నిర్మించలేదు



**నెల్లూరు డిసెంబర్ 12, ప్రభాతవార్త-వైద్యం** కమిషన్లు సకాలంలో అందకపోవడం వల్లే సర్వేపల్లి కాలువకు అడ్డుగోడ నిర్మించలేదని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ ఆరోపించారు. సోమవారం రూరల్ నియోజకవర్గంలోని 18వ డివిజనులో గల సర్వేపల్లి కాలువ కట్ట ప్రాంతంలో మౌండూస్ తుఫాను తీవ్రతతో దెబ్బతిన్న నివాసాలను అబ్దుల్‌అజీజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షాల కారణంగా నష్టపోయి, ఇబ్బందులు పడుతున్న బాధితులకు రూ.20వేలు ఆర్థిక సహాయం అందించారు. అక్కడి స్థానికులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే హరనాథపురంలో తన ఐస్ ఫ్యాక్టరీలో ఉన్న బిల్డింగ్‌కి రావాలని, కావాల్సిన భోజన సదుపాయాలు కల్పిస్తానని వారికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ స్థానికంగా 30 ఏళ్ళ నుంచి ప్రజలు ఇక్కడ జీవిస్తున్నారని, గతంలో వీళ్ళందర్నీ టిడ్కో ఇళ్ళలో చేరమని అడిగితే వీరందరూ కలిసి మేము కూలీనాలీ చేసుకుని బతికే వాళ్ళమని మేము దూరం వెళ్తే మాకు కష్టమైపోతుందని చెపితే ఇక్కడే తామే వారు నివశించే విధంగా రోడ్లు వేసి అభివృద్ధి చేశామని చెప్పారు. గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు ఇక్కడికి వచ్చి టీడీపీ గెలిస్తే మీ అందరి ఇళ్ళు తొలగిస్తారని, వైసీపీ వస్తే అందరి ఇళ్ళు సురక్షితంగా ఉంటాయని చెప్పి మాపై అభియోగాలు మోపారన్నారు. సర్వేపల్లి కాలువకు నిర్మిస్తున్న అడ్డుగోడ సిటీ వరకే ఎందుకు ఆగిపోయిందని, అదే గోడ ఇక్కడ కూడా కట్టి ఉంటే ఇళ్ళు గట్టిగా ఉండేవన్నారు. సర్వేపల్లి అడ్డుగోడ సిటీ నియోజకవర్గం దాటి రూరల్ నియోజకవర్గంలో రాకపోవడానికి కమిషన్లలో వాటాల తగవులే కారణమని అబ్దుల్ ఆరోపించారు. రూరల్ నియోజకవర్గంలో నాకు తెలియకుండా నువ్వు కాంట్రాక్టులు ఇవ్వడం ఏమిటని శ్రీధర్‌రెడ్డి అనడంతో అంతటితో గోడ నిర్మాణం ఆపేశారన్నారు.

శ్రీధర్‌రెడ్డి ప్రతిరోజు పాపాలే చేస్తున్నారని, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడే అవి బయటకి వస్తాయన్నారు. ప్రతిరోజు ఇంటికి ఎన్నికోట్లు పోవాలన్న ఆలోచన తప్ప ప్రజలు, పేదవారను ఇవేమీ పట్టవని మండిపడ్డాడు. టౌన్‌ప్లానింగ్ అధికారులు వీరి వద్దకు వచ్చి మీ ఇళ్ళను తొలగిస్తామని బెదిరించి, వీరి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని వివరించారు. వెంటనే సర్వేపల్లి కాలువ అడ్డుగోడ నిర్మాణ టెండర్‌ను పిలిచి గోడ నిర్మించాలని ఆయన డిమాండ్ చేశాడు. వైసీపీ నాయకులు, అధికారులు ఇక్కడ పర్యటించి కనీసం భోజన వసతి కూడా కల్పించకపోవడం దారుణమన్నారు. తక్షణమే బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారిని ఆదుకోవాలని సూచించారు. వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించడమే కాకుండా, నూతన ఇళ్ళను ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ని, కమిషనర్‌ని అజీజ్ డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, నెల్లూరు.శ్రీనివాసులునాయుడు, సాభిర్‌ఖాన్, నెల్లూరు.మురళి, కనపర్తి.గంగాధర్, వనజారెడ్డి, రుపక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్చరీ పోటీలకు జిల్లా జట్ల ఎంపికలు

**నెల్లూరు,డిసెంబరు12 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రస్థాయి పటీల్లో పాల్గొనే ఆర్చరీ జట్ల ఎంపికలను ఈనెల 16న నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నిర్వహించనున్నామని జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష్య కార్యదర్శులు పల్లంరెడ్డి శ్రీహర్ష, పావురాల వేణులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికల్లో ఆశక్తి గల బాలబాలికలకు ఇండియన్‌రౌండ్, రికర్వ్‌రౌండ్, కాంఫౌండ్‌రౌండ్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించనునా న్నమన్నారు. ఈ ఎంపికల్లో ఎంపికైన వారు ఈనెల21నుండి రెండురోజులపాటూ విజయవాడలోని విఎంసి ఒల్గా పీల్డు నందు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికల్లో పాల్గొనదలచిన వారు వారి పేర్లను ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్నిన వివరాలకు 9441955334కుకాల్ చేయ్యాలని వారు కోరారు.

# ఎన్యుమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మాండూస్ తుఫాను వలన నష్టపోయిన వారికి ఉదారంగా నష్టపరిహారం చెల్లించేలా ఎన్యుమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా కచ్చితంగా చేపట్టడంతో పాటు బాధితులకు న్యాయం జరగాలని, పునరావాస కేంద్రాలో ఉంటూ ఆశ్రయం పొందిన వారికి ప్రభుత్వం ద్వారా అందించే ఆర్థిక సాయం అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. మాండూస్ తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలపై సోమవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో కలిసి తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితులను సమీక్షించారు. మాండూస్ తుఫాను వలన నష్టపోయిన వారికి ఉదారంగా నష్టపరిహారం చెల్లించేలా ఎన్యుమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా కచ్చితంగా చేపడ్డంతో పాటు నష్టపరిహారం అందజేయాలని, పంటలు దెబ్బ తిన్న చోట మళ్లీ పంటలు వేసుకోవడానికి 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందించాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు, నష్టం అంచనాలు, పరిహారం పంపిణీ ప్రక్రియ వారం రోజుల లోపు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎస్పీ విజయరావు, నెల్లూరు నగర కమిషనర్ డి.హరితతో కలిసి వీడియో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మాండూస్ తుఫాను నేపథ్యంలో జిల్లాలో అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని, వర్షాల కారణంగా జరిగిన నష్టాలకు సంబంధించిన అంచనాలను సమగ్రంగా తయారు చేసి నివేదిక సమర్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు ముఖ్యమంత్రికి వివరించారు. విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అవసరమైన మేరకు సిద్ధంగా ఉంచడం జరిగిందని, జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా 208 మందిని పునరావాస కేంద్రాలకు తరలించడంతో పాటు వారికి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం కూడా అందించడం జరిగిందని కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు.

# అకాలవర్షం-అపారనష్టం



**ఉదయగిరి డిసెంబర్ 12 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలో కురిసిన అకాల వర్షం రైతుల కంట కన్నీరు తెప్పించింది. మండల పరిధిలోని వందల హెక్టార్లలలో వేసిన పంటలు చేతికి వచ్చే దశలో మాండూస్ తుఫాన్ కారణంగా ఏర్పడిన అల్పపీడనం వల్ల కురుస్తున్న వర్షాలకు పూర్తిగా నాశనమైపోయాయి.. వెంగళరావునగర్ ,గుడినరవ,సున్నంవారిచింతల, తదితర గ్రామాలలో వేసిన పచ్చిశనగ ,పొద్దుతిరుగుడు,పంటలు నీట మునిగి పూర్తిగా నాశనమైయ్యాయి. గండిపాళెం,మాసాయపేట,బిజ్జంపల్లి, తదితర గ్రామాలలో వేసిన వరి పంట చేతికి అందే దశలో వర్షాల వలన ధాన్యం పూర్తిగా తడిచిపోయి రాలిపోయాయి. అనేక అశలతో అప్పుచేసి పంటను వేసిన రైతులు పూర్తి స్థాయిలో నష్టాల ఊబిలో కూరుకొని పోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# బ్రాహ్మణపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం



**మర్రిపాడు,డిసెంబర్12ప్రభాతవార్త:** మండలంలోని బ్రాహ్మణపల్లి సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కొనసాగించారు.తొలుత గ్రామంలోని గంగమ్మగుడిలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, అధికారులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రతి ఇంటి గడప తొక్కుతూ రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ ముందుకు సాగారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవినీతికి తావులేకుండా అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నా రన్నారు. సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. గడిచిన మూడున్నరేళ్ళలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి లక్ష నుండి 3లక్షల రూపాయలు వరకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఈసందర్భంగా గ్రామస్తులు తెలిసిన పలు సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు .మాండూస్ తుఫాన్ వలన ఆత్మకూరు నియోజకరవ్గంలో పలు చెరువులకు గండ్లు పడ్డాయని వెంటనే అధికారులకు తెలిపి యుద్ధ ప్రాతిపధికన మరమ్మత్తులు చేయిస్తామన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణాల కోసం ప్రతి పాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించామని వర్షాల వలన ఇబ్బందులుపడిన వారి సమస్యలను వెంటనే నివేదికలు సిద్ధం చేసి వారికి అవసరమైన సహాయక చర్యలు తీసుకుంటామన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హోటల్‌పై విజిలెన్స్ దాడులు - 5 సిలిండర్లు స్వాధీనం



**కోవూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త** కోవూరులోని రైల్వేరోడ్డులో ఉన్న బాలాజి హోటల్‌పై సోమవారం రాత్రి విజిలెన్స్ సిఐ సుధాకర్‌రెడ్డి ఆద్వర్యంలో దాడులు చేశారు. ఈ సందర్భంగా ఇంటికి వినియోగిస్తున్న 5 సిలిండర్లను స్వాధీనం చేసుకొని హోటల్ యజమాని సురేష పై 6 ఎ కేసు నమోదు చేశారు.ఈ దాడులలో సివిల్‌సప్లయ్ డిప్యూటి తహసిల్దారు బిఎస్ కృష్ణ ప్రసాద్ తదితరులున్నారు.

## గీతా మందిరంలో ప్రారంభమైన మహాసంప్రోక్షణ

**కావలి, డిసెంబరు 12 ప్రభాతవార్త** కావలి పట్టణం రైల్వే రోడ్డులోని గీతా మందిరం జీర్ణోద్ధరణను పురస్కరించుకొని సోమవారం మహాసంప్రోక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఉదయం 9 గంటల నుంచి రాత్రి వరకు గీతా మందిరంలో అనుజ్ఞ, అచార్య ఋత్విక్‌వరణం, కంకణధారణ, అకల్మష హోమం, యజమాన ఆశీర్వచనం, పుణ్యాహం, వాస్తు హోమం,మృత్సంగ్రహణం, అంకురార్పణ, యజమాన ఆశీర్వచనంలు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

## మాండూస్ తుఫాన్‌తో మునిగిన నార్లు



**మనుబోలు, డిసెంబరు 12 ప్రభాతవార్త** మండలంలోని లోతట్టు గ్రామాల రైతులను మాండూస్ తుఫాన్ తీవ్రంగా నష్టపరిచింది. డిసెంబరు నెలలో అనూహ్యంగా పుట్టుకువచ్చిన తుఫాన్ రైతులకు శాపంగా మారింది. యాతకు వచ్చిన షుగర్ లెస్ నార్లు వరదలకు మునిగిపోయాయి. కొలనుకుదురు, కట్టువపల్లి, బద్దివోలు, వెంకన్నపాళెం, పిడూరుపాళెం,పల్లిపాళెం గ్రామాలలో కండలేరు పరివాహక ప్రాంతంలో మాగాణి పొలాలలో పోసుకున్న నార్లు ముంపుకు గురయ్యాయి. ఫలితంగా నాట్లుకు పెట్టిన పెట్టుబడి, విత్తనాలు ఎల్లవపాలయ్యాయి. అలాగే షుగర్ లెస్ అదునుతప్పింది. రబీ సేద్యంలో కండలేరు రైతులు వెనుకబడ్డారు. కొత్త వరి విత్తనాలు తెచ్చుకొని నార్లు పోసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోయారు.

# కలకలం సృష్టించిన పురిటి బిడ్డ మృతదేహం

### ఎవరిదీ పాపం ?

### కావలి ఏరియా వైద్యశాల నిర్వాకం

**కావలి, డిసెంబరు 12 ప్రభాతవార్త** ప్లాస్టిక్ కవర్‌లో భద్రంగా పెట్టిన పురిటి బిడ్డ మృతదేహం కలకలం సృష్టించింది. ఈ పాపం ఎవరిదంటూ కావలి ప్రజానీకం ప్రశ్నిస్తోంది. కావలి ఏరియా వైద్యశాల వైద్యుల, సిబ్బంది నిర్లక్ష్యానికి, బాధ్యతారాహిత్యానికి ఈ పురిటి బిడ్డ మృతదేహం అద్దంపడుతోంది. వివరాలు ఇలావున్నాయి. కావలి ఏరియా వైద్యశాల ఆవరణలో బయోమెడికల్ వేస్టేజ్‌లో ప్లాస్టిక్ కవర్‌లో వున్న పురిటి బిడ్డ మృతదేహాన్ని సోమవారం గుర్తించారు. అయితే మూడు రోజుల క్రితం జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసిందన్న ప్రచారం సాగుతోంది. ఈ పురిటి బిడ్డను ఎవరైనా వదిలించుకొని కవర్‌లో చుట్టి పడేస్తే చనిపోయిందా, ఏరియా వైద్యశాలలో పురిటి బిడ్డ మృతి చెందితే కవర్‌లో పెట్టి పడేశారా అన్న అనుమానాల్ని అందర్ని పట్టిపీడుస్తున్నాయి. ఈ బిడ్డ కవర్ మాది కాదని, బయట వ్యక్తులు వైద్యశాల ఆవరణలో పడేశారని కావలి ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు మీడియాతో తెలిపారు. మూడు రోజుల క్రితం ఈ కవర్‌ని చూశామని బయోమెడికల్ వేస్టేజ్‌లో పడేశామని వైద్యశాల శానిటరీ సిబ్బంది చెబుతున్నట్లు తెలుస్తోంది. పసిబిడ్డ మృతదేహం కవర్‌ను గుర్తించలేని పరిస్థితులలో కావలి ఏరియా వైద్యశాల పనితీరు వుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఏరియా వైద్యశాల వైద్యులపై చర్యలు చేపట్టాలి:** కావలి ఏరియా వైద్యశాలలో తరచుగా నిర్లక్ష సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి విమర్శించారు. ప్లాస్టిక్ కవర్‌లో పురిటి బిడ్డ మృతదేహంపై సోమవారం ఆయన ఏరియా వైద్యశాల ఆవరణలో మీడియాతో మాట్లాడారు. కావలి ఏరియా వైద్యశాల డాక్టర్ల నిర్లక్ష్య పనితీరుపై చర్యలు చేపట్టాలని ఆయన ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న వైద్యులు ప్రతి నెల లక్షల్లో జీతం తీసుకుంటూ కాలమంతా ప్రైవేట్ వైద్యశాలలో వుంటూ ధనమే ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తున్నారన్నారు. కావలి ఏరియా చుట్టుపక్కల పది మండలాల నుంచి పేద ప్రజలు ఈ వైద్యశాలకు వస్తుంటారన్నారు. కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామన్న ప్రచారమే తప్ప సక్రమమైన వైద్యం అందడం లేదన్నారు. ఈ వైద్యశాలలో పనిచేస్తూ ప్రైవేట్ వైద్యశాలలు పెట్టుకొని వైద్య వ్యాపారం చేస్తున్న డాక్టర్లపై దాడులు చేసి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఏరియా వైద్యశాలలో పేదలకు సక్రమమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## ప్రజా సమస్యల సాధనకై గళమెత్తిన జనసేన



**నెల్లూరు,డిసెంబరు12 ప్రభాతవార్త-విద్య:** నగరంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుగుల కిషోర్ ఆధ్వర్యంలో సోమవారం స్పందనలో జిల్లా జాయింట్ కలెక్టర్ కూరా ్మనాధ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేదలు ఎక్కువగా నివశించే 30వ డివిజన్ వైఎస్ఆర్ నగర్‌లో మౌళిక వసతులు కరువయ్యాయన్నారు. మంచినీరు. లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, కుక్కలు, పందుల బెడద అధికంగా ఉందన్నారు. పేదలకు గత 10 సంవత్సరాల ముందు ప్రభుత్వం అందజేసిందన్నారు. అయినా నేటికి వసతులు మాత్రం కల్పించలేదని ఆరోపించారు. వీరికి కనీస వసతులు కల్పించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. మండోస్ తుఫాను దాటికి ఈ ప్రాంతం పూర్తిగా జలమయం అయిందన్నారు. ఇండ్లలోకి నీరు చేరటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. గత 8 సంవత్సరాలుగా ఒకే పార్టీ నుండి ఒకే వ్యక్తి ఎమ్మెల్యేగా ప్రాతినిద్యం వహిస్తున్నా పేద ప్రజల జీవన విధానం బాగుపడకపోవటం విచారకరమన్నారు. ప్రజా బాట పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న ఎమ్మెల్యే వెంటనే సౌకర్యాలు కల్పిసే బాగుటుందని హితవు పలికారు. అధికారులు తక్షణం స్పందించి 15రోజుల్లో వారి సమస్యలను పరిష్కరించకుంటే స్థానికులను కలుపుకుని తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళణ చేపడతామని హెచ్చరించారు. ఈ మేరకు వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ త్వరిత గతిన సమస్యల పరిష్కారానికి కృషిచేయటం జరుగుతుందని హామీ ఇవ్వటం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టన కమిటీ కార్యదర్శి కృష్ణవేణి, స్థానిక నాయకులు కరీం, ప్రశాంత్‌గౌడ్, హేయచంద్ర, అమీన్, మౌనిష్, అలేఖ్, షాజహాన్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణా తరగతులు



**వింజమూరు, డిసెంబర్12ప్రభాతవార్త:** వింజమూరు మండల పరిధిలోని పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో అభివృద్ధి పై ప్రణాళికా శిక్షణా తరగతులను సోమవారం ప్రారంభించారు. ముందుగా ఎంపిడిఒ ప్రసన్నకుమారి, జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి , మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్యలు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లా రీసోర్స్‌పర్సన్ శ్రీనివాసులురెడ్డి సర్పంచ్‌లకు, కార్యదర్శులకు వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బందికి సమగ్ర శిక్షణనిచ్చారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రామపంచాయతీలకు వచ్చే నిధులు ఆధారంగా 2023-24సంవత్సరం ఆర్ధిక ప్రణాళికను తయారుచేయడం తదితర విషయాలపై వివరంగా విశ్లేషించారు. కేంద్ర, రాష్ట్ర నిధులను ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలిపారు. ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్ళి గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలన్నారు. అవగాహనాలోప ంతో నిర్ణయాలు తీసుకుంటే పంచాయతీ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కావున క్షేత్ర స్థాయిలో అధికారులందరూ సమిష్టిగా పనిచేసి ఆదర్శపంచాయతీలుగా తీర్చిదిద్దాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, యాకశిరి భవాని, వనిపెంట హైమావతి, వింజమూరు సర్పంచ్ నల్లగొండ్ల సృజన, ఆరవీటి కిస్తీపురం సర్పంచ్ రమణారెడ్డి, బుక్కాపురం సర్పంచ్ షేక్ రసూల్, ఎపిఒ , ఎపిఎం , మండల రెవెన్యూ అధికారులు , ఇతర పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, మండల స్థాయి అధికారులు , పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఎస్‌కె సహాయకులు , ఆరోగ్య సహాయకులు, ఇంజనీరింగ్ సహాయకులు, సచివాలయ సిబ్బంది , అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలేని పశువైద్యాధికారులు

**ఉదయగిరి డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలో నేలటూరు పంచాయితీ సర్వరాబాద్ గ్రామంలోలంపిస్కిన్ డిశీజ్ అనే వ్యాధి ఆవులకు,ఎద్దులకు సోకింది. గత నెల రోజులగాగ్రా మంలోప శువులకు ఈవ్యాధి సోకి ఇబ్బంది పడుతున్నా సంబంది పశువై ద్యాధికారి గానిసర్వరాబాద్‌కు రాకపోవడం ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నది.స్దానిక కుర్రపల్లి వెటర్నరి వైద్యశాలకు బాధిత రైతులు పశువులని తీసుకొని ఎన్నిసార్లు వెల్లినా వెటర్నటి వైద్యశాల మూత వేసి ఉన్నదని రైతులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. సంబందిత అధికారులు స్పందించి ఈవ్యాధి ఇతర పశువులకు ప్రబలక ముందే తగు వైద్య చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మాండూస్ తుఫాన్ బాధితుల్ని ఆదుకోవాలి



**కావలి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** మాండూస్ తుఫాన్ ఎడతెరిపి లేని వర్షాలకు కావలి పట్టణంలోని ఎంతోమంది పేదలు జీవనం దెబ్బతినిందని వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య డిమాండ్ చేశారు. సోమవారం సిపియం నేతలతో కావలి ఆర్డీవో కార్యాలయ అధికారిణి యం.నాగలక్ష్మిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిత్యం రెక్కాడితే కాని డొక్కాడని వేలాది మంది కూలినాలి, చిరు వ్యాపారాలు చేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. గత నెలలో కురిసిన వర్షాలకు, ఈ నెలలో సంభవించిన తుఫాన్‌కు పట్టణంలో నివసించే పేదలు చిక్కుకొని జీవనాధారం దెబ్బతినిందన్నారు. పూటగడవని పరిస్థితి ఏర్పడిందన్నారు. పట్టణంలోని చెరువుకట్ట గిరిజన సంఘం, శివరామసుబ్బయ్య కాలనీ, బుడమగుంట గిరిజన కాలనీ, బాలకృష్ణారెడ్డినగర్, ముసునూరు గిరిజన కాలనీ, కొనదిన్నె గిరిజన కాలనీ, కావిలేరుగుంట కాలనీ, జొన్నాయగుంట గిరిజన కాలనీ తదితర ప్రాంతాలలో నిరుపేదలు నివస్తున్నారన్నారు. వీరందరూ ఈ వర్షాలకు చిక్కుకొని తల్లడిల్లిపోతున్నారన్నారు. ఈ కాలనీలలో రోడ్లు అన్ని జలమయమైనాయన్నారు. ప్రభుత్వం వెంటనే ఇంటికి 25 కేజిల బియ్యం. 5 వేల రూపాయల నగదు అందజేసి పేదలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు జి.మధుసూదన్‌రావు, బి.కృష్టయ్య, కె.చెన్నయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు.

## చోరీ చేశారంటూ ఫిర్యాదు

**చేజర్ల, డిసెంబర్12ప్రభాతవార్త:** చేజర్ల మండలం ఆదూరుపల్లిలోని ఈశ్వరమ్మ ఇంట్లో చోరీ జరిగిందని సోమవారం ఫిర్యాదు అందినట్లు సంగం సిఐ రవినాయక్ పేర్కొన్నారు. గార్లపాడుకు చెందిన ఈశ్వరమ్మ తన తల్లితో కలిసి ఆదూరుపల్లిలో నివాసముంటూ ఓ షాపులో పనిచేసుకుంటూ జీవనం గడిపేది. ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తన ఇంట్లో 4సవర్ల బంగారాన్ని దోచుకెళ్ళారంటూ ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ రవినాయక్ తెలిపారు.

## రిజర్వేషన్ల సాధనకు బలిజ, కాపులు సంఘటితం కావాలి



**కావలి, డిసెంబరు 12 ప్రభాతవార్త** రెడ్డి ప్రభుత్వాలు అన్యాయంగా తొలగించిన బలిజ, కాపు రిజర్వేషన్లను తిరిగి సాధించుకునేందుకు బలిజ,కాపులందరూ సంఘటితం కావాలని, వైసిపి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని బలిజ,కాపు సంక్షేమ సంఘం కావలి అధ్యక్షులు తోట వెంకట శేషయ్య పిలుపునిచ్చారు. కావలి బలిజ,కాపు సంక్షేమ కార్యాలయంలో 2023 క్యాలెండర్‌ను కాపు సంఘం నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తోట వెంకట శేషయ్య మాట్లాడారు. బలిజ, కాపులందరూ విద్య, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎదగనీయకుండా రెడ్డి ప్రభుత్వాలు కాపు రిజర్వేషన్లను బలవంతంగా తొలగించి కాపు, బలిజలను అణిచివేతకు గురి చేశారని దుయ్యబట్టారు. ప్రస్తుత జగన్‌రెడ్డి వైసిపి ప్రభుత్వం కూడా ఆ దారిలోనే ప్రయాణం చేస్తూ రిజర్వేషన్ల ఊసే ఎత్తడం లేదన్నారు. గత తెలుగుదేశ ప్రభుత్వం ఇచ్చిన కాపు రుణాలను జగన్‌రెడ్డి ప్రభుత్వం రద్దు చేసి కాపుల ఆర్థిక స్థితిపై చావుదెబ్బ కొట్టిందన్నారు. ప్రతిభ కల్గిన కాపు విద్యార్థుల విదేశీ విద్యారుణాలను సైతం రద్దు చేసి కాపు బిడ్డల భవిష్యత్‌ను కాలరాసిదందన్నారు. కావలి వైసిపి నాయకత్వం అధిక జనాభా కల్గిన బలిజలను రాజకీయంగా అణగదొక్కాలనే దురుద్దేశంతో స్థానిక రాజకీయ పదవులన్నింటిని ఒక్క రెడ్డి కులానికే కట్టబెట్టిందన్నారు. ఈ వైసిపి పాలనలో బలిజల ఎదుగుదల అన్ని రంగాలలో ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అందుచేత బలిజలందరూ సంఘటితమై రానున్న ఎన్నికలలో జనసేనను గెలిపించి బలజల కష్టాలను తీర్చుకునే అవకాశం వుందన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నేతలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ



**సైదాపురం, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సైదాపురంలోని సమైక్య కార్యాలయంలో ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో మండల అగ్రికల్చర్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ కార్యకర్తలకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికకు సంబంధించి సోమవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా అవసరమయ్యే ప్రణాళిక తయారుపై వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి, ఏపీవో మురళీ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## చెరువుల్లా తలపిస్తున్న వీధులు



**సైదాపురం, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మాండూస్ తుఫాను వలన కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రమైన సైదాపురంలోని వీధులు చెరువులను తలపిస్తున్నాయని, ఈ విషయమై పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సైదాపురంలోని కొన్ని చోట్ల వరదనీరు వీధుల్లో చేరడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. బీసీ కాలనీలో కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై నీరు చేరడంతో స్థానిక మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు నీరు నిల్వ ఉండడం వలన రాత్రి సమయంలో పాములు, దోమలు ఎక్కువగా వస్తున్నాయని, ఈ రహదారిపై స్కూల్‌కు, హాస్టల్‌కు విద్యార్థులు తరచుగా వెళుతూ ఉంటారని తెలిపారు. ఈ విషయమై మండల అధికారులకు, పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు తెలిపినా కనీసం పట్టించుకోవడంలేదని, రాత్రి సమయంలో భయాందోళనలతో జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. నాయకులు కూడా ఎన్నికల సమయంలో తప్ప తరువాత కనీసం కనిపించడంలేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## రైతుల్ని నిట్టనిలువునా ముంచిన మాండూస్ తుఫాన్



**కావలి రూరల్, డిసెంబరు 12 ప్రభాతవార్త:** మాండూస్ తుఫాన్ రైతులను నిట్టనిలువునా ముంచిందని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దుర్గాబాబు తెలిపారు. మాండూస్ తుఫాన్ ప్రభావంతో కావలి సమీపంలోని బుడమగుంటలో నీట మునిగిన పంట పొలాలను సోమవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత నాలుగు రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లి ప్రవహిస్తున్నాయన్నారు. చెరువులు నిండి నీటి కుండల్ని తలపిస్తున్నాయన్నారు. జిల్లాలో వేలాది ఎకరాలలో వేసిన వరి పొలాలు నీట మునిగాయన్నారు. పంటలను చూసిన రైతన్నలు కన్నీటి పర్యంతమవుతున్నారన్నారు. నీట మునిగిన పంట పొలాలను ప్రభుత్వాధికారులు పరిశీలించి నష్టాలు అంచనా వేసి రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం రైతులకు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, చిన్నిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్టాన్ని పరిశీలించిన వ్యవసాయాధికారులు



**చేజర్ల, డిసెంబర్12ప్రభాతవార్త:** మండలంలో మాండూస్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటచేలను సోమవారం వ్యవసాయాధికారి శశిధర్ పరిశీలించారు. పలు గ్రామాల్లో నారుమడులు దెబ్బతినడంతోపాటు శనగ ,వరిపంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. మినుము , పెసర పంటలను కూడా పరిశీలించామన్నారు. వర్షాలు విపరీతంగా కురియడం వలన పంటలు దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు జిల్లాఅధికారులకు నివేదిక పంపుతున్నా మన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో విఎఎలద్వారా దెబ్బతిన్న పంటలను పరిశీలించామన్నారు.

## చల్లాయానాదుల సమస్యలపై ఎంపిడిఒకి వినతి



**ఇందుకూరుపేట డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ఇందుకూరుపేట మండలంలోని గంగపట్నం పంచాయితీపల్లిపాళెం గిరిజన కాలనీలో 20 చల్లాయానాదుల కుటుంబాలు నివశిస్తున్నారు. వీరిలో ముగ్గురుకి పక్కాగృహాలు నిర్మాణం చేసి మిగిలిన వారి గృహనిర్మాణాలు అసంపూర్తిగా వదిలివేసినట్లు బిజెపి గిరిజనమోర్చ నెల్లూరు పార్లమెంట్ జిల్లా అద్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు పేర్కున్నారు. శనివారం ఆయన ఎంపిడిఒను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈప్రాంతంలో గిరిజనులకు మంచి నీరు వసతి కల్పించాలని విద్యుత్ లైన్ ద్వారా వీదిలైట్లు అదే విధంగా సిసిరోడ్డు నిర్మాణం చేయాలని అసంపూర్ణంగా ఉన్న గృహనిర్మాణాలను డ్రైనేజి కాలువలు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని చల్లాయానాదాలకు మౌళిక వసతులు కల్పించాలని ఎంపిడిఒకు వినతిపత్రంలో పేర్కున్నారు. ఈకార్యక్రమంలోబిజెపి మండలాద్యక్షులు వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు పాల్గోన్నారు.

## సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు



**సైదాపురం, డిసెంబరు 12, ప్రభాతవార్త:** గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దారు పి.కృష్ణ తెలిపారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ సమస్యలపై ప్రజల వద్ద నుంచి సుమారు 8 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని, వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా భూ సమస్యలు, రహదారి సమస్యలు, తాగునీటి సమస్యలు ఏమైనా ఉంటే అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఆర్టీసీలోని ఖాళీ స్థలాలకు టెండర్ విడుదల

**నెల్లూరు,డిసెంబరు12 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు ఆర్టీసీ రీజియన్ పరిధిలోని కందుకూరు బిట్-1,కందుకూరు బిట్-2, బుచ్చిరెడ్డిపాలె ం బిట్-1,బిట్-2, కావలి బిట్-1,బిట్-2, కాకుటూరులోని జెడ్ఎస్‌టిసి లోనని ఖాళీ స్థాలాలను 15 ఏళ్లపాటు లీజుకు ఇచ్చేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలనుండి టెండర్లను ఆహ్వానిస్తున్నామని సంస్థ రీజనల్ మేనేజర్ పివి.శేషయ్య సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని పూర్తిచేసిన ధరఖాస్తులను ఈనెల 20వతదీ మధ్యాహ్నం రెండు గంటలలోపు టెండర్ బాక్స్‌లో వేయ్యాలన్నారు. అదేరోజు మూడు గంటలకు టెండర్లను ఓపెన్ చేయనున్నామని మరిన్ని వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

## రీసర్వేకు సహకరించండి

**చేజర్ల, డిసెంబర్12ప్రభాతవార్త:** మండలంలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం కింద గ్రామాల్లో జరగనున్న రీసర్వే కార్యక్రమానికి మండల ప్రజలు సహకరించాలని రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ మొలతాటి గిరీష్ పేర్కొన్నారు. సోమవారం కాళాయపాళెంలో సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు , గ్రామస్తులతో సమావేశమయ్యారు. రీసర్వే 3వ విడతలో కాళాయపాళెం గ్రామాన్ని ఎంపిక చేశామన్నారు. రెవెన్యూపరంగా ఉన్న అపరిష్కృత భూసమస్యలను పరిష్కరించే దిశగా ఈసర్వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. సర్వే జరిగే సమయంలో పొలాల యజమానులు తమ హక్కు పత్రాలతో రీసర్వేకు హాజరు కావాలన్నారు. ప్రజా ప్రతినిధులు , లబ్ధిదారులు రీసర్వే సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మండల సర్వేయర్ శేషయ్య, విఆర్ఒ కోటేశ్వరరావ్, సర్వేయర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోతుగంటి రోశయ్య మృతదేహానికి మాలేపాటి నివాళులు



**కావలి, డిసెంబరు 12 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ సీనియర్ నాయకుడు పోతుగంటి శ్రీకాంత్ తండ్రి, ప్రముఖ వ్యాపారవేత్త పోతుగంటి రోశయ్య మృతదేహాన్ని సోమవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సందర్శించారు. పూలమాల వుంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. రోశయ్య కోడలు కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మాలేపాటి వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, జిల్లా అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసరావు, కావలి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కుందుర్తి కిరణ్‌కుమార్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట రమేష్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ రహీమ్, కావేటి శివకోటయ్య, రవి, పట్టణంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, రైస్ మిల్లర్లు, వ్యాపారస్తులు పాల్గొని నివాళులర్పించారు.

## గుండెపోటుతో యువకుడు మృతి



**మనుబోలు, డిసెంబరు 12 ప్రభాతవార్త :** మండలంలోని కటోపల్లికి చెందిన గుండాల భరత్‌కుమార్ (45) సోమవారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందాడు. నెల్లూరులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ గుండెపోటుకు గురై మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడు కటోపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు, చేగోవీరా ఫౌండేషన్ అధ్యక్షులు గుండాల ఆదినారాయణకు స్వయాన తమ్ముడు. ఆయన మృతితో వైసిపి పార్టీకి చెందిన అనేక మంది నాయకులు భరత్ పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కూడా భరత్ మృతి చెందడంతో ఆయన సోదరుడు ఆదినారాయణతో ఫోన్‌లో మాట్లాడి సానుభూతిని వ్యక్తం చేసినట్లు సమాచారం. సోమవారం సాయంత్రం భరత్‌కు అంత్యక్రియలు ముగించారు.

## విఆర్వోలు నిరసన ఆందోళన



**మనుబోలు, డిసెంబరు 12 ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం 12 మంది విఆర్వోలు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర, జిల్లా విఆర్వోల సంఘం పిలుపు మేరకు మధ్యాహ్నం భోజన వేళలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీల్దార్ సుధీర్‌కు వినతి పత్రం అందజేశారు. రీసర్వేలో విఆర్వోలకు పనిభారం పెరిగిందన్న ఆందోళన చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విఆర్వో సంఘ అధ్యక్షులు మురళీధర్, ఉపాధ్యక్షులు భగవాన్‌సింగ్, కార్యదర్శి అఖిల్, సభ్యులు సిద్ధవరపు నాగార్జునరెడ్డి, శీనమ్మ, బాలకృష్ణారెడ్డి, బల్లి శ్రీనివాసులు, బుజ్జయ్య, రమేష్, వెంకయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సూరాను సన్మానించిన మాజీ జడ్‌పిటిసి



**బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త**బుచ్చిరెడ్డిపాళెం వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డిని సంగం మండలం మాజీ జడ్‌పిటిసి మెంబర్ మడగల దేవసహాయంశాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సూరా శ్రీనివాసులురెడ్డి పట్టుదలతోఎమ్మెల్యే నల్ల పరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆశీర్వాదంతో ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు.ఆయన నాయకత్వంలో 2024లో బుచ్చిరెడ్డిపాళెం మండలంలో వైసిపికి మంచి మెజార్టీ వస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట పలువురువైసిపి నాయకులున్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు,డిసెంబరు 12 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో మార్గశిర మాసం సోమవారం పర్వదినం సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శాంతినగర్‌కు చెందిన వి. మల్లికార్జున్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి. సురేష్, ధర్మకర్తల మండలి సభ్యులు పి. మోహన్, ఏ. హనుమారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు ఉన్నారు.

## యూనివర్శిటీ క్రీడలలో ఎంఎస్‌ఆర్ విద్యార్థి ప్రతిభ



**కావలి, డిసెంబరు 12 ప్రభాతవార్త** విక్రమ సింహపురి యూనివర్శిటీ కావలి కళాశాలలో నిర్వహించిన అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీలలో కావలి పట్టణ ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థి మోహన్‌కృష్ణ ప్రతి భను చాటిచెప్పి పతకాలు కైవసం చేసుకున్నారు. సోమవారం కావలి ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థికి అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి విద్యార్ది మోహన్‌కృష్ణ బొకె అందజేసి అభినందించి మాట్లాడారు. తమ కళాశాలలో విద్యతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. యూనివర్శిటీ స్థాయి పోటీలలో ఉత్తమ బహుమతులు పొందేలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తమ కళాశాల విద్యార్థులు పరీక్షల ఫలితాలలో, క్రీడా పోటీలలో ప్రత్యేకతను చాటిచెప్పడం ఎంతో ఆనందంగా వుందన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ తలపనేని ఉమ, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, వ్యాయామ అధ్యాపకులు పి.బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

## బుచ్చిలో విఆర్‌ఒల నిరసన




**బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవిన్యూ అధికారుల పిలుపు మేరకు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తు బుచ్చిరెడ్డి పాలెం మండలంలోని విఆర్‌ఒలు తహసిల్దారు కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. సోమవారం నుండి ప్రభుత్వకార్యాలయ విధులు ఉదయం 10 గంటల నుండి సాయింత్రం 5 గంటల వరకే మాత్రమే విధులునిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.మద్యహాన్నం లంచ్‌డిమానేషన్ టైంలో రాష్ట్రంలో ఉన్న అన్ని తహసిల్దారు కార్యాలయలా వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలోభాగంగా బుచ్చి మండలంలోని విఆర్‌ఒలందరు మద్య హ్నాం 1 గంటకు విఆర్‌ఒలపై పెరుగుతున్న పనిభారం,ఆర్థికభారం తదితర విషయాలపై నిరసన తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించడం అమానుషం



**కావలి, డిసెంబరు 12 ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించడం అమానుషమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అ ధ్యక్షులు ఎస్.మల్లి మండిపడ్డారు. సోమవారం ఆయన దళిత నేతలతో కావలి ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనం తరం ఆయన మాట్లాడారు. విడవ లూరు మండలం రామతీర్ధం గ్రామంలో 15 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ స్థానంలో అంగడి పెట్టి విగ్రహాన్ని రేకులతో కప్పివేయడం దారుణమన్నారు. విగ్రహం చుట్టు కుళ్లిపోయిన కూరగాయలు, చెత్తాచెదారాలు వేస్తున్నారన్నారు. ఇదేమని షాపు యజమానిని అడుగగా దురుసుగా ప్రవర్తించాడన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని అవమానిస్తుంటే అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. అంగడి యజమానిపై చర్యలు గైకొనాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత నేతలు జెడ్డా వాసు, జె.విజయ్‌రావు, టి.తిరుపతి, శ్రీనివాసులు, ఆలూరు తిరుపతి, బ్రహ్మయ్య, ముక్కు మోహన్‌రావు, నెల్లూరు మాల్యాద్రి, గోళ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మినుము రైతు దిగాలు...శనగ రైతు కుదేలు

**కలిగిరి, డిశెంబర్12, ప్రభాతవార్త;** మెట్టరైతు మెడలు వంచింది మాండోస్ తుఫాన్.గత నాలుగు రోజులుగా ఎడతెరపలేకుండా కురుస్తున్న వర్షాలకు మెట్టరైతుదిగాలు పడ్డాడు.నెలరోజుల్లో మినుముపంట చేతికి వస్తుందిలే, కష్టాలు తీరుతాయన ఎదురు చూస్తున్న తరుణంలో మాండోస్ తుపాన్ రూపంలో వానలు రైతులను వెంటాడుతున్నాయి.వర్షాదార పంటలతో సాగుబడి చేసుకుంటున్న రైతుకు ఆ వానలే ఇబ్బందుల్ని కలిగిస్తున్నారు. మినుము పంట ప్రస్తుతం కాయ దశలో ఉంది. ఇక 20రోజులు దాటితే పంటలు చేతికి వచ్చే సమయం దగ్గర పడుతున్న సమయంలో విడవని వానలతో రైతు దిగులు చెందుతున్నాడు. పంటకు ఈ వానలు వల్ల ఇబ్బంది వస్తాయేమోననే భయాందోళన చెందుతున్నాడు.వ్యవసాయ అధికారులు మాత్రం పెద్దగా నష్టం వాటిల్లక పోవచ్చంటున్నారు. ఇక సీజన్ రావడంతో గత 10 రోజుల నుండి రైతులు పచ్చిశనగ పంట విత్తనం వేస్తున్నారు.ఈ క్రమంలో తుఫాన్‌కారణంగా వానలు వదలక పోవడంతో మొలిచిన శనగ కుళ్లిపోయే ప్రమాదముంది. విత్తనాలుకూడా భూమిలో కుళ్లిపోయే ప్రమాదముంది. ఏమిచేయాలో పాలుపోని పరిస్తితిలో రైతు దిగాలు చెందుతున్నాడు. దీనిమం మండల అగ్రికల్చర్‌అధికారిని వివరణ కోరగా ఈ వర్షాలకు మినుము పంట పెద్ద నష్టం కలగక పోవచ్చని శనగ రైతులకు విత్తనాలు నష్టం కలగవచ్చన్నారు. మండలంలోని తెల్లపాడు,వెలగపాడు, పెద్దకొండూరు తదితర గ్రామాలలో సుమారు 200ఎకరాల్లో విత్తనాలు వేసినట్లు తమదృష్టికి వచ్చిందని నష్టపోయిన రైతులకు ప్రభుత్వంకి నివేదికలు పంపి ఉచితంగావిత్తనాలు సరఫరా చేసేందుకుకృషి చేస్తామన్నారు.

## ఆశా పోస్టుల భర్తీకి చర్యలు

**నెల్లూరు డిసెంబర్ 12, ప్రభాతవార్త-వైద్యం** పట్టణ ఆరోగ్య కేంద్రంలో జాఫర్‌సాహెబ్ కెనాల్ ఆసుపత్రి పరిధిలో ఉన్న ఆశా కార్యకర్తల పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఆ ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టినట్లు జాఫర్‌సాహెబ్ కెనాల్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ అధికారి డాక్టర్ సునీల్‌బాబు సోమవారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు.

## నష్టపోయిన రైతుల్ని ఆదుకుంటాం



**కలువాయి డిసెంబర్ 12 ప్రభాతవార్త** మాండూస్ తుపాన్‌తో నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకొని ఎల్లి ఆదుకుంటామని కలువాయి జడ్‌పిటిసి బు లగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం కలువాయిలోని తుఫాన్‌కు నీటమునిగినినారు మళ్ళను మండల వ్యవసాయాధికారి వి . ప్రతాప్ రైతులతో కలిసి అనీల్‌కుమార్‌రెడ్డి క్షేత్రస్థాయిలోపరిశీలిం చారు.మండలంలోని తుఫాన్‌కారణంగా 2వేల 3 వందల ఎకరాలలో పంట నష్టం వివరాల నివేదికను పై అధికారులకు ఇవ్వడం జరిగిందని ఏఒ ప్రతాప్ తెలిపారు.ప్రస్తుత వర్షాకాలంలో మొక్కలలో సూక్ష్మదాతులోపం వస్తుందని దీనిని అధికమించడానికి పలు సస్యరక్షణ చర్యలు చేపట్టాని అదే విధంగావరి నర్సరీలలో తీసుకోవల్సిన జాగ్రత్తలను వ్యవసాయాధికారులు రైతులకు వివరించారు.ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు అవసరం



**వరికుంటపాడు,డిశంబర్12,ప్రభాతవార్తః** గ్రామాలు పూర్తిస్తాయిలో అభివృద్ధి చెందాలంటే తప్పనిసరిగా ప్రణా ళికలు అవసరమని ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు అన్నారు.సోమవారం స్తానిక మండల పరిషత్‌కార్యాలయంలో సర్పంచ్‌లు,ఎం.పి.టి.సి సభ్యులు పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బందికి ప్రత్యేక శిక్షణాకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలోభాగంగా తొలిరోజు ఎం.పి.డి.ఒ విజయ భా స్కర్‌రావు,ఇ.ఒ.ఆర్.డి సురేష్‌బాబు నేతృత్వంలో రెండు బ్యాచ్‌లతో శిక్షణాకార్యక్రమం నిర్వ హించా రు.ఈసందర్భంగా ఎం.పి.డి.ఒ మాట్లాడుతు గ్రామ పంచాయతీలు అభివృద్ధిచెందాలంటే తప్పనిసరిగా ప్ర ణాళికలతో పాటు సంక్షేమపదకాలు రూపొందాలన్నారు.ఎం.ఇ.ఒ షావుద్దీన్,ఎ.పి.ఎం వైనారూత్,కార్యాలయ సీనియర్, జూనియర్ సహాయకులు శీతారామాంజనేయులు,రామకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు,ఎం.పి.టి.సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయాదికారిగా కిరణ్



వరికుంటపాడు,డిశంబర్12,ప్రభాతవార్తఃవరికుంటపాడు మండల వ్యవ సాయాదికారిగ కిరణ్ సోమవారం భాద్యతలు చేపట్టారు.స్తానిక వ్యవసా యాధికారి కార్యాలయంలో భాద్యతలు చేపట్టిన కిరణ్ వి.ఎ.ఎలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.రైతన్నలకు అందుబాటులో వుంటు రైతు సంక్షేమంకోసం కృషిచేస్తాన న్నారు. అనంతరం వరికుంటపాడు ఆర్.బి.కె పరిధిలో తుఫానుకారణంగా దెబ్బతిన్న కుసుమ,పొగాకు పంటలను అయనపరిశీలించారు. వి.ఎ.ఎలు హర్‌నాద్,చంద్రశేఖర్,ఆదిత్య,శ్రీకాంత్,వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## అప్రమత్తంగా వుండండి



వరికుంటపాడు,డిశంబర్12,ప్రభాతవార్తః మాండూస్ తుఫాను కారణంగా వరికుంటపాడు,రామదేవులపాడుల మధ్య వున్నటువంటి పల్లపేరువాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ఆగ్రామాలమధ్య నడిచే ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఎస్.ఐ బాల మహేంద్రనాయక్ అన్నారు .సో మవారం కనియంపాడు గ్రామంవద్ద వున్నటు వంటి పిల్లాపేరువాగున సిబ్బందితోకలసి ఆయన పరిశీలించారు.ఈమార్గంగుండ ప్రాయాణించే వాహన దారులు ఇతర మార్గాలలో వెళ్లాలని సూచించారు. హెడ్ కానిస్టేబుల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం కృషి



**వరికుంటపాడు,డిశంబర్12,ప్రభాతవార్తః** వెనుకబడిన ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రజ లందరి సంక్షేమంకోసం కృషి చేసేందుకు అడగులు వేస్తున్నట్లు ప్రముఖశాస్త్రవేత్త డాక్టర్ మూల వెంకట రమణారెడ్డి తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా యవతీ, యువకులకు మెరుగైన విద్యనందించి ఉద్యోగఅవకాశాలు కల్పిస్తానని ఇందుకు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగుజాడల్లో ముందుకు నడుస్తానన్నారు.విద్య,ఉద్యోగాలపరంగా నియోజకవర్గంలో చాలా కష్టాలు వున్నాయని తనకు అవకాశం కల్పిస్తే మెరుగైన సౌక ర్యాలు కల్పిస్తానన్నారు.త్రాగునీరు,సాగునీరు సమస్యలు పరిష్కరించడంతోపాటు వైద్య పరంగాచేయూతనివ్వడంతోపాటు సూపర్‌స్పెషాలిటి వైద్యశాలను స్తాపించి 200గ్రామాల ప్రజలకు ఆరోగ్యబరోసాను కల్పించనున్నట్లు హామీనిచ్చారు.

## బిసి కళాశాల హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచండి




**నెల్లూరు టౌన్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల కళాశాల వసతి గృహ విద్యార్థుల మెస్‌చార్జీలు 1400 రూపాయల నుంచి 2500 రూ పాయలకు పెంచాలని బిసి స్టూడెంట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వి.లీ లాకృష్ణ యాదవ్ అదికారులను విజ్ఞప్తి చేశారు. నగరంలోని బిసిఎస్ఎఫ్ కార్యాల యంలో సోమవారం మాట్లాడు తూ బీసీకళాశాల వసతిగృహ విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై స్పందన కార్యక్రమంలో తాను పాల్గొని వినతిపత్రం అందజేశానన్నారు. 2018లో అప్పటి నిత్యావసర వస్తువుల ధరల ప్రకారం మెస్ చార్జీలను 1400 రూపాయలకు నిర్ణయించా రని, అయితే ప్రస్తుతం నిత్యావసర ధరలు రెట్టింపు కంటే అదనంగా ఉన్నాయని, ఈ ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను 2500 రూపాయలకు పెంచి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందజేయాలని కోరారు. కేవలం 1400 రూపాయల మెస్ చార్జీలతో నాణ్యమైన పౌష్టికాహారం లభించక విద్యార్థులు అనారోగ్యా నికి గురవుతున్నారని, ఇదే విషయమై వసతిగృహ సంరక్షకులకు విద్యార్థి సంఘాల నాయకుల మధ్య తరచూ సమాధానాలు చెప్పలేక ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విషయాలను ఉన్నతాధికారులు గు ర్తించాలన్నారు. జిల్లా కలెక్టర్ మెస్ చార్జీలు పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా చర్యలు తీసు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని ఆత్మకూరులోని బీసీ బాలుర వసతి గృహాన్ని రేకుల షెడ్డులో నిర్వహిస్తున్నారని, ఇక్కడ కనీస మౌలిక వసతులు లేక నివాసానికి అనువుగా లేదని, దీంతో విద్యార్థుల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, ఈ విషయమై తక్షణమే స్పందించి అన్ని సౌకర్యాలు ఉన్న చోట వసతి గృహ నిర్వహణ జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవం వాయిదా



**వింజమూరు,డిసెంబర్12ప్రభాతవార్త:** వింజమూరు మండల కేంద్రంగా ఈనెల 14న ప్రారంభం కానున్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ శాఖ ప్రారంభోత్సవాన్ని తుఫాన్ కారణంగా వాయిదా వేశామని ట్రస్ట్ చైర్మెన్ సురేష్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ లక్ష్యాలు, పాతికేళ్ళ ప్రణాళికలు, సమున్నత ఆశయాలతో ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవలు అందించాలని ఈ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసిందన్నారు. వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజుచెరువు సమీపంలోని విశాలమైన ప్రాంగణంలో భారీ బహిరంగ సభతో సేవా కార్యక్రమాలతో వైద్య, ఆరోగ్య శిబిరంతో ప్రారంభించాలని భావించినప్పటికీ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలతో ప్రారంభోత్సవానికి వచ్చే ప్రజలు అసౌకర్యానికి గురవుతారని ట్రస్ట్ ప్రారంభం సంబరాలను వాయిదా వేయాలని నిర్ణయించామన్నారు. జనవరి 8వ తేదీన ట్రస్ట్ సేవలు ఆత్మీయులు, శ్రేయోభిలాషుల మధ్య ప్రారంభిస్తామన్నారు.

## ఆశా కార్యకర్తకు దరఖాస్తు చేసుకోండి

**సైదాపురం, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కొత్తగా మంజూరు కాబడిన ఆశా కార్యకర్త ఉద్యోగం భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని వైద్య అధికారి జనార్ధన్ తెలిపారు. సైదాపురం పీహెచ్‌సీకి సంబంధించి సైదాపురం 1 పరిధిలో ఒక పోస్టు నూతనంగా మంజూరు చేయడం జరిగిందని, మంగళవారం చివరి రోజు కారణంగా అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## రొయ్యల గుంటల వలన పొలాలు నీటిలో మునక



**కోవూరు,డిసెంబరు 12 ప్రభాతవార్త :** కోవూరు మండలం పంట కాలువ ప్రాంతంలో రొయ్యల గుంటల ఏర్పాటు కారణంగా ఈ అకాల వర్షాలకు తమ పొలాలు నీటితో మునిగిపోయాయని ఆ ప్రాంత రైతులు సోమవారం కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా గుంటలు ఏర్పాటు చేయడంతో ఎల్లవ నీరంతా పొలాలపై పడి పొలాలు అంతా నీటిలో మునిగిపోయాయన్నారు. ఇరిగేషన్ కాలువలు సైతం ఆశించిన మేర పూడిక తీయకపోవడంతో పరిస్థితి ఇబ్బందికరంగా మారిందన్నారు. అధికారులు చొరవ చూపి తమ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు నేతలు ఎస్. నరసింహులురెడ్డి, టి. శ్రీనివాసులురెడ్డి, శివకుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వీఆర్వోలకు పనిభారం తగ్గించండి



**కోవూరు,డిసెంబరు 12 ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న వీఆర్వోలకు పని ఒత్తి డి తగ్గించాలని కోరుతూ కోవూరు మండల గ్రామ రెవెన్యూ అధికారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ పనిఒత్తిడి కారణంగా చనిపోయిన గ్రామ రెవెన్యూ అధికారుల కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా ఇటీవల చేపట్టిన సర్వేకు ధీర్ఘకాలిక ప్రణాళిక ఉండాలన్నారు. అదేవిదంగా ఈ సర్వేను వంద రోజుల్లో పూర్తిచేయాలనే నిబంధనను సడలించాలన్నారు. గ్రామ సచివాలయాల్లో నూటికి 90 శాతం రెవెన్యూకు సంబంధించిన సర్వీసులు వీఆర్వోలు చేస్తున్నారని, దీనిని దృస్టిలో పెట్టుకుని వారికి కావాల్సిన కంప్యూటర్‌లు, స్టేషనరీ ఏర్పాటు చేయాలన్నారు. వీఆర్వోలకు రీ సర్వేతో పాటు రెగ్యులర్ సర్వీసులు కూడా ఉన్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని పని ఒత్తిడి తగ్గించాలన్నారు. ఖాళీగా ఉన్న వీఆర్వో పోస్టులను అర్హులైన వీఆర్ఏలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో అసోసియేషన్ నేతలు అశోక్‌రెడ్డి, నాగేశ్వరరావు, ప్రసాద్, సుజాత, జయరాజ్, శ్రీనివాసులురెడ్డి, విజయ్‌కాంత్, తదితరులు ఉన్నారు.

## కాలువలో పడి వృద్ధురాలు మృతి



**కోవూరు,డిసెంబరు 12 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ విఘ్నేశ్వర కాలనీకి చెందిన పి. బుజ్జమ్మ(58) ఆదివారం రాత్రి 8గంటల ప్రాంతంలో వేగూరు కాలువ సమీపంలో వస్తూ ఈదురు గాలులకు అందులో పడిపోయింది. రాత్రివేళ కావడంతో ఆ ప్రాంతమంతా గాలించినా బుజ్జమ్మ జాడ తిరిగి రాలేదు. సోమవారం ఉదయం చెర్లోపాలెం సమీపంలో ఉన్న కాలువ ప్రాంతంలో షట్టర్ వద్ద మృతదేహాన్ని కోవూరు పోలీసులు కనుగొన్నారు. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని కోవూరు ఎస్సై వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యంలు పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

## వరిసాగుకు ప్రభుత్వం సాయమందించాలి



**కోవూరు,డిసెంబరు 12 ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన అకాల వర్షాలు, తుపాను కారణంగా దెబ్బతిన్న నారుమడులు, వరిసాగుకు ప్రభుత్వం సాయమందించాలని బీజేపీ నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష పేర్కొన్నారు. కోవూరులోని కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపం ప్రాంగణంలో సోమవారం బూత్‌లెవల్ స్థాయిలో పార్టీ బలోపేతంపై మండల పార్టీ అధ్యక్షుడు రఘురామయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సీజన్‌లో విక్రయించి ధాన్యానికి అనేక మంది రైతులకు ఇంకా డబ్బులు రావాల్సి ఉందన్నారు. దీనిని తోడు రైతులకు సంబంధించి రావానా చార్జీలు, హమాలి చార్జీలు కూడా ప్రభుత్వం నేటికీ చెల్లించలేదన్నారు. గత సీజన్‌లో మద్దతు ధర కోల్పోయిన రైతాంగం నేడు తుపాను వలన వరినాట్లను, సాగులో ఉన్న పంటను నష్టపోమవడం జరిగిందన్నారు. జరిగిన నష్టానికి రైతులకు ఆర్థికసాయం ఉచితంగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, నేతలు ఉన్నారు.

### ఈ నె 18న జరిగే దళిత, గిరజనుల జేపీసీ రాష్ట్రష సదస్సును విజయవంతం చేయండి

**నెల్లూరు టౌన్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** ఈ నెల 18వ తేదీ ఆదివారం విజయవాడ గాంధీనగర్ జింఖానా గ్రౌండ్, కందుకూరి కళ్యాణ మండపంలో జరిగే దళిత, గిరిజన జేఏసీ రాష్ట్ర సదస్సులో అధిక సంఖ్యలో దళిత గిరిజన వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని దళిత, గిరిజన జేఏసీ ప్రతినిధులు ఎస్.తిరుపయ్య, డి.సునీల్‌రాజులు సంయుక్తంగా పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత మూడు సంవత్సరాలుగా దళిత, గిరిజనులకు రాజ్యాంగంలో పొందుపరచబడిన చట్టబద్ధమైన సంక్షేమ పథకాలు అమలుచేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. దళిత, గిరిజనుల అభివృద్ధి సంక్షేమాన్ని అణగదొక్కేందుకు ప్రభుత్వాలు 27 సంక్షేమ పథకాలు తొలగించడం దారుణమన్నారు. ఈ క్రమంలో నిర్వీర్యం కాబడిన సంక్షేమ పథకాల అమలుకు, రాజ్యాంగ పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో గడచిన ఆగస్టు నెల నుంచి నవంబరు వరకు సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సదస్సుకు దళిత, గిరిజన నాయకులు, మేధావులు, విద్యావంతులు, లాయర్లు తదితరులు వేలాదిగా పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. నెల్లూరు జిల్లా దళిత గిరిజన సభ్యులుగోను శివాజీ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాండూస్ తుఫాన్ ప్రభావంతోరైతులకు తీవ్రనష్టం

**కలిగిరి, డిసెంబర్12, ప్రభాతవార్త;** మాండూస్ తుపాన్ కారణంగా మండలంలోని రైతులయ తీవ్రంగా నష్టపోవడం జరిగిందని మండల వ్యవసాయాది కారిప్రసూన తెలిపారు. సోమవారం కొండాపురం మండలంలోని పార్ల పల్లి శాయిపేట, నేకూనాంపేట పంచాయితీలలో రైతలతో కలసి ఎఒ పర్యటించారు. ఈసందర్బంగా ఎఒ మాట్లాడుతూ శాయిపేట, నేకూనాంపేట,పార్లపల్లి గ్రామాలలని పొలాలు చెరువులను తలపిస్తున్నాయన్నారు. ఈ మండలంలో సుమారు శనగపంట 450 ఎకరాలు, మినుము పంట 200 ఎకరాలు, మిరప పంట 150 ఎరకాల్లో రైతులు వేయడం జరిగిందని ఈ వర్షాలకు పంటలు తీవ్రంగా నష్టం వాటిల్లిందన్నారు.

## సిఐటియు జిల్లా నూతన కార్యవర్గం




**ఆత్మకూరు,డిసెంబర్12ప్రభాత వార్త:** ఆత్మకూరు సోమవారం నిర్వహించిన సిఐటియు 11వ జిల్లా మహాసభ చివరి రోజు కార్యక్రమం ముగిసిన అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎంపికచేశారు. జిల్లా కార్యవర్గంలోకి ఆత్మకూరు నుండి సిఐటియు జిల్లా సెక్రటేరియట్ సభ్యులుగా జి.వి.శివప్రసాద్, జల్లా కమిటీ సభ్యులుగా కొండమూరి హజరత్తయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎ.నాగయ్యలు ఎంపికయ్యారు.

## మాండూస్ తుఫాన్ ప్రభావంపై అధికారులతో సమీక్ష



**బిట్రగుంట, డిసెంబరు 12 ప్రభాతవార్త** మాండూస్ తుఫాన్ నష్టంపై మండల ప్రత్యేకాధికారి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ డి.వెంకట్రావు సోమవారం సమీక్షించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ మాండూస్ తుఫాన్ ఏఏ శాఖలకు ఎంత నష్టం సంభవించింది తగు నివేదికలు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ఈ తుఫాన్ ప్రభా వంతో 13 విద్యుత్ స్తంభాలకు నష్టం వాటిల్లిందని,గ్రామాలలో రోడ్లు దెబ్బతిన్నాయని సంబంధిత ఇంజనీర్లు ఆయన దృష్టికి తెచ్చారు. వ్యవసాయ శాఖకు సంబంధించి వరి నారుమరుదులు నాటు వేసిన కయ్యలలో నీట మునిగిన విషయాన్ని ఆయనకు తెలియజేయగా వీటన్నంటిపై సమగ్ర నివేదికను అందజేస్తే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఇంకనూ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయని మరలా ఈ నెల 13వ తేదిన బంగాళాఖాతంలో మరొక అల్పపీడనం ఏర్పడుతున్న దృష్ట్యా అధికారులంతాఅప్రమత్తంగా వుండాలని ఆయన ఆదేశించారు. తహశీల్దార్ లక్ష్మీనారాయణ,ఎంపిడివో గోవిందరావు, వివిధ శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రసన్న పుట్టినరోజు వేడుకలు



**కోవూరు,డిసెంబరు 12 ప్రభాతవార్త** : కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి సూచనల మేరకు కోవూరులో సోమవారం ఘనంగా వైసీ పీనాయకుల ఆధ్వర్యంలో జరిగాయి. ముం దుగా స్థానిక పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక శాంతినగర్‌లో ఉన్న లక్ష్మీపార్వతి వృ ద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు మంచి పౌష్టికా హారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రసన్నకు మార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించి మంత్రి కావాలని ఆకాం క్షిస్తున్నామన్నారు. మరలా వైసీపీ ప్రభుత్వం రావడం ఖాయమని, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడి పీఠం ఎక్కుతారని ఈ సందర్భంగా ధీమా వ్యక్తంచేశారు. పడుగుపాడు సొసైటీ ఛైర్మన్ మల్లి కార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, కోవూరు మండల యువజన విభాగం అధ్యక్షుడు ఎం. చిరంజీవి, బీసీ సెల్ అధ్యక్షుడు కె. మల్లికార్జున, ఎ స్సీ సెల్ అధ్యక్షుడు అంజన్‌రావు, పంచాయతీ విభాగం అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వేణుగోపాల్, గంగవరం వైస్ సర్పంచ్ మోషా, వైసీపీ నాయకులు శేఖర్‌స్వామి, బ్రహ్మయ్య, సాయికుమార్, అజిత్, శ్రీను, అశోక్‌కుమార్, నితీష్‌లు ఉన్నారు.

## రానున్నది వైసీపీ ప్రభుత్వమే



**కోవూరు,డిసెంబరు 12 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పుట్టి నరోజు సందర్భంగా సోమ వారం స్థానిక సాయిబాబా గుడిలో ఏఎంసీ ఛైర్మన్ రాధా కృష్ణారెడ్డి సూచనలమేరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖ ర్‌రెడ్డివిగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు అనూప్‌రెడ్డి, వైసీపీ నాయకులు సాయియశ్వంత్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రసన్నకుమార్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధి ఆంచి మంత్రి కావాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. రానున్నది వైసీపీ ప్రభుత్వమేనని , ముఖ్య మంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో వైసీపీ నాయకులు జగదీష్ స్వామి, శేఖర్ స్వామి, శ్రీనివాసులురెడ్డి, శివాలయం ఛైర్మన్ బి. సురేష్, నాగరాజు,పెద్ద సంఖ్యలో పీఆర్‌కేఆర్ గ్రూపు సభ్యులు ఉన్నారు.

## బాధితులను పునరావాస కేంద్రాలకు తరలింపు



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 12, ప్రభాత వార్త:** తుఫాను తీవ్రతకు నివాసాలు కోల్పోయిన బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించి సౌకర్యాలను కల్పించాలని నగరపాలక సంస్థ కమి షనర్ హరిత అధికారులను ఆదేశించారు. స్థానిక 18వ డివిజన్ సర్వేపల్లి కాలువకట్ట, గుర్రాల మడుగు సంఘం తదితర ప్రాం తాల్లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి సోమ వారం పర్యటించారు. ఈ సందర్భంగా వరద ప్రభావానికి గురై నివాసాలు దెబ్బతిన్న వారితో, ఇండ్లలోకి నీరు చేరిన ప్రజలతో కమిషనర్ మాట్లాడారు. వరద ప్రభావం తగ్గి పరిస్థితులు అనుకూలంగా మారే వరకు పునరావాస కేంద్రాల్లో రక్షణ పొందాలని కమిషనర్ సూచించారు. వరదనీరు తొలగించేందుకు అవసరమైన పూడికతీత పనులను వెంటనే చేపట్టి, అంటు వ్యాధులు వ్యాపించకుండా పారిశుధ్య నిర్వహణ పనులను ప్రారంభించాలన్నారు. పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులను కల్పించి ప్రజలకు సౌకర్యవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తోటకూర అశోక్‌కుమార్, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, ఆరోగ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.

## సరయు రాజ్‌కుమార్‌కు ఘన సత్కారం



**నెల్లూరు,డిసెంబరు12 ప్రభాతవార్త-విద్య** పద్మశ్రీ ఘంటసాల శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వాహకులు నీలకంఠం శ్రీనివాసుల రెడ్డి ఆధ ్వర్యంలో నగరంలోని స్థానిక పురమందిరంలో అప్పాల సుశీల మ్మ ఫౌండేషన్ వ్యవ స్థాపకులు, చి ం ం జీ వి య ఁ ఋ వ త గౌరవాధ్యక్షులు, పారిశ్రా మి కత్తవేత్త అప ్పల రాజ్‌కుమార్ కి ఘనంగా ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. ఘజమాలలతో శాలువాలు కప్పి ఆయను సత్కరించారు. ఘంటశాల జ్ఞాపికను అందించి అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు వ్యాపార వేత్తగా ఎంత ఎదిగినా సమాజ సేవ చేయ్యాలనే తలంపుతో వారి మాతృమూర్తి జ్ఞాపకార్ధం స్వచ్చంద సం స్ధను స్ధాపించి పేదలకు సేవ చేయటం స్ఫూర్తి దాయకమన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని యువత సమాజ సేవలో ముందుండాలని కొనియాడారు. రక్తదానశిబిరాలను నిర్వహించిన వందలమంది ప్రాణాలను పరోక్షంగా కాపాడిన గతన అప్పల బదర్స్‌కు దక్కుతుందన్నారు. అనంతరం రాజ్‌కుమార్ మాట్లాడుతు తాము చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి సత్కరించిన నిర్వాహకులకు ఆయన ధన్యవాదలుతెలిపారు. భవిష్యత్‌లో తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో అప్పల దిలీప్‌కుమార్, చిన్నా, వరుణ్, మహేష్, రాజు, వెంకటేశ్వర్లు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత ఎమ్మెల్యే నల్లపరెడ్డిప్రసన్నకుమార్‌రెడ్డి





**బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త** నిత్యం నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తు ప్ర జలకోసం పాటుపడే ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అని ఆయన కోవూరు నియోజవర్గానికి శాశ్వత ఎమ్మేల్యే ్య అని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ కొనియాడా రు.కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి బర్తడే వేడుకలను అంబేద్కర్ భవన్‌లో అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 60 కేజిల కేకున్ కట్ చేశారు.అనంతరం పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. పెద్ద ఎత్తున బాణా సంచిని కాల్చారు.అలాగే ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు వైద్యసిబ్బందికి పండ్లు,కేకులు పం చిపెట్టారు. అనం తరం జరిగిన సభలో ఛైర్‌పర్సన్ మాట్లాడుతు ఒక్క సంవత్సరంలో సుమారు వందకోట్ల రూపాయాలు ని ధులు బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీకి మంజూరు చేయించి చరిత్ర సృష్టంచిన ఎమ్మెల్యే అని ఆమె కొనియాడారు. ఈనియోజవకర్గానికి ఆయనే శాశ్వత ఎమ్మెల్యే అని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం సీనియర్ నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్ధానం ఛైర్మన్ పుట్టా సుబ్ర మణ్యంనాయుడు,సీనియర్ నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, ఇప్పగుంట విజయ్‌భాస్కర్‌రెడ్డి, మేనకూరు సీతారామిరెడ్డి,నగరంపాలక వైస్ ఛైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,వైస్ ఛైర్మన్ షేక్ షాహుల్ మా ట్లాడుతు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనం దంగా ఉందని అన్నారు.6 సార్లు ఎ మే ్మల్యేగా గెలిచిన ఆయన 2024లో మరోసారి ఎమ్మెల్యే కావడం తద్య మని చెప్పారు. 40 వేల పైచిలుకు ఇళ ్ళ గడపగడపకు కార్యక్రమంలో తిరిగి రికార్డు సృష్టించిన ఎమ్మెల్యే అని ప్రశంసించారు.జొన్నవాడ ఆల యంలో ఎమ్మెల్యే పేరు మీద ప్రత్యేకంగా పూజలు చేయించినట్లు దేవ స్దానం ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నా యుడు తెలిపారు. అనంతరం ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు , ఉపాధ్యాక్షురాలు నాగిరెడ్డి కీర్తనారెడ్డి,కౌన్సి లర్లు షేక్‌షకిలా బేగం,బిట్రగుంట ప్రమీలమ్మ, కంఠాఅనం త మ్మ,కోఆప్షన్ సభ్యురాలు బిట్రగుంట నాగల క్ష్మీ,మోర్ల జయంతి,పఠాన్ నస్రీన్, మినగల్లు వైసిపి నాయకులు నాగిరెడ్డి ద్వారకనాద్‌రెడ్డి,మోర్ల మురళీ పలువురు మాట్లాడారు. ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహారావు ,సిఐ కోటేశ్వరరావు,ఎస్ఐ వీరప్రతాప్, కమీషనర్ చంద్రశేఖ ర్‌రెడ్డి, పాల్గొని ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రక్తదానం చేయడం చాలా మంచి కార్యక్రమమని వారు ప్రశంసించా రు.ఈకార్యక్రమంలో మండలం పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి,మోర్ల మురళీ,కౌన్సిలర్ యానాదిరెడ్డి, మం డల యూత్ అద్యక్షులు చిరమణ సురేష్,కౌన్సిలర్ రహమత్‌భాషా,పఠ్రిబాబు,బట్టా విల్సన్,బట్టా ప్రవ ల్లిక,మోర్ల భరత్,డాక్టర్ అల్లాబక్షు,మినగల్లు సర్పంచ్ తులసి,బోర్రురాము, చల్లాయపాళెం నాయకులు రజినికాంత్,తమ్మిరెడ్డి మల్లికార్జున,పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు





**బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త** కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదిన వేడు కలను వవ్వేరు బ్యాంకు ఛైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి ఆద్వర్యంలో ఘ నంగా నిర్వహించారు. కేకున్ కట్ చేసి,పెద్ద ఎత్తున బాణాసంచిని కాల్చి,పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సూరా మాట్లాడుతూ నియో జకవ ర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకు మార్‌రెడ్డి 61 వ జన్మదిన వేడు కలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. 1997 నుండి పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డితో నా ప్రయాణం సాగిందని సూరా తెలిపా రు.రానున్న ఎన్నికలలో రెట్టింపు ఉత్సా హంతో ప్రసనన్న గెలుపుకోసం కృషి చేస్తానని చెప్పారు.ఎమ్మెల్యే బర్తడే ఎవ్వరైనా చేయవచ్చు కాని కొంతమంది వలసనాయకులు మావద్దకు వస్తున్న నాయకులను వెళ్ల వద్దని చెప్పడం ,అ ధికారులను బెదిరంచడం మంచి పద్ధతికాదని ఆయన హితవు పలికారు.నాకు ఎపార్టీతో అవసరం లేదు ప్రసనన్న ఏక్కడ వుంటే అక్కడే ఉంటానని అన్నారు.గతంలో అనేక మంది నాయకులు నన్ను అనేక విధాలుగా పార్టీ మారమని చెప్పినా పార్టీ మారలేదని ఆయన స్పష్టం చేశారు.అనంతరం మైనార్టీ నాయకులు మే ము మొదటి నుండి ప్రసన్నకుమార్‌రెడ్డి కోసం సూరా శ్రీనివాసులురెడ్డితో కలిసి పనిచేశాం అలాగే 2024 ఎన్నికలలో ప్రసన్నకుమార్‌రెడ్డికి అఖండ మెజార్టీ తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తానని అన్నా రు.అనంతరం సీనియర్ నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి మాట్లాడుతు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి 2024లో 7వసారి ఎమ్మెల్యే కావడం తద్యమని అన్నారు.నిధులు తేవాల న్నా,అభివృద్ధి చేయాలన్న ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు. వైస్ ఛైర్మన్ షేక్ షాహుల్,కౌన్సిలర్ అందెప్రత్యూషా, పఠాన్ నస్రీన్ ,పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య,కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్న వాడ ప్రసాద్ మాట్లాడుతు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నిరంతరం ప్రజలకోసం కష్టపడే వ్యక్తి అని అన్నారు.2024లో ఆయనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని చెప్పారు.అనంతరం సీనియ ర్‌నాయకులు రమేష్‌రెడ్డి మాట్లాడుతు మొట్టమొదటి నుండి సూరా నాయకత్వంలో బుచ్చిరెడ్డిపాళెం మండ లంలో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి అఖండ మెజార్టీ తీసుకొని వచ్చామని చెప్పారు.కాగితాల పు లులు వస్తుంటాయి అవి గాలిలోనే పోతాయని ఎద్దెవ చేశారు.అలాగే మునులపూడి సర్పంచ్ పత్తి రమ ణారెడ్డి, వవ్వేరు బ్యాంకు డైరక్టర్ మురళీ,శ్రావణ్ పలువురు వైసిపి నాయకులు మాట్లాడారు. ఈకార్యక్ర మంలో మినగల్లు నాయకులు నాగిరెడ్డి ద్వారకనాద్‌రెడ్డి,చల్లాయపాళెం వెంకయ్య, సర్పంచ్ ఓడా పెంచల య్య,కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్,యూత్ ప్రెసిడెంట్ చిరమణ సురేష్,బషీర్,పుట్టా ధనలక్ష్మీ,రేబాల ఎంపిటిసి సభ్యులు రమణమ్మ,రేబాల నాయకులు లఘంతోటి మస్తానయ్య,దామరమడుగు నాయకులు అహ్మద్‌భాషా,పంచేడు నాయకులు ప్రసాద్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి పలువురు వైసిపి నా యకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెలే ప్రసన్నకు జన్మదిన శుభాకాంక్షలు

### తెలపిన డీసీఎమ్మెస్ ఛైర్మన్



**కొడవలూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త** : కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్క రించుకోని సోమవారం డీసీఎమ్మెస్ ఛైర్మన్ వీరిచలపతిరావు హైదరాబాదులోని తన నివాసం నందు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని కలసి, పూల మొక్కను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జే శారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.

## శ్రామిక నగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 30వ శ్రామిక నగర్‌లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా గ్రామాల్లో, డివిజన్‌లలో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, మాది మాటల ప్రభుత్వం కాదు అని, చేతల ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 95 శాతం వరకు నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కూకటి ప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ కూకటి హరిబాబుయాదవ్, స్థానిక వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట గడువు లోపు పరిష్కారం అందించండి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పం దన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది నిబద్ధత పాటించాలని, గడువు లోపు సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ డి.హరిత సూచించారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ఫిర్యాదుదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించి గడువులోపు పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతి విభాగం ఉన్నతాధికారి తమకు సంబంధించిన ఫైళ్లు పెండింగులో లేకుండా జాగ్రత్త వహించాలని, సూచించిన గడవు లోపు సమస్యలు పరి ష్కారం కావాలని కమిషనర్ స్పష్టం చేశారు. డయల్ యువర్ కమిషనర్ ద్వారా 18 సమస్యలు, స్పందన వేదికలో 16 విజ్ఞప్తులను అందుకున్నామని, గడవు లోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ తెలి పారు. స్పందన వేదికలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, ఈఈ సంజయ్, సెక్రటరీ హేమావతి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామరాజు ట్రస్టు సేవలు ప్రశంసనీయం



**నెల్లూరు టౌన్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు సేవలు ప్రశంసనీయ మని సినీ దర్శకుడు మహేష్‌చంద్ అన్నారు. సోమవారం నెల్లూరు బి.వి.నగర్‌లోని శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు కార్యాలయాన్ని ఆయన సందర్శిం చారు. ట్రస్టు చేస్తున్న సేవలను అడిగి తెలుసుకు న్నారు.అనాథలు, నిరాశ్రయులకు చేయూతనిస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్టు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ట్రస్టు ఛైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు మా ట్లాడుతూ నలుగురికి సహాయపడడంలోనే మనిషికి నిజమైన సంతృప్తి కలుగుతుందని వివరించారు అనంతరం మహేష్‌చంద్‌ను పూలకిరీటం అలంకరింపజేసి పూల మాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సెక్రటరీ కె.మురళీమోహన్‌రాజు, వై.చంద్రశేఖర్‌రెడ్డి, సభ్యులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోవూరు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కొడవలూరు డిసెంబర్ 12 ప్రభా తవార్త :** కొడవలూరు మండలం లోని నార్త్‌రాజుపాలెం టపాతోపు వద్ద ఉన్న విశ్వజనని అనా ధాశ్ర మంలో డీసీఎమ్మెస్ ఛైర్మన్ వీరి చలపతిరావు ఆదేశాల మేరకు సో మవారం ఉదయం కోవూరు నియో జకవర్గం శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి 61వ జన్మదిన వేడుకలను కొడవలూరు వైసిపి సేవాదళ్ కన్వీనర్ చక్కా మనోహర్ బాబు ఆధ్వర్యంలో పండుగ వాతావరణం కల్పించే పిల్లల మధ్య కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచిపెట్టినారు. అనంతరం పిల్లలకు పఅల్పా హారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొడవలూరు మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భవిషత్‌లో శాసనసభ్యులు మరెన్నో ఉన్నత పదవులు అలంకరిచాలని కోరారు.అనంతరం చక్కా మనోహర్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి ఆయురా రోగ్యా లతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్ర మంలో కొత్తవంగల్లు వైసీపీ నాయకులు వేముల వెంకటేశ్వర్లు, చక్కా రామయ్య, చక్కా హరిబాబు, దశయ్య, కొంజేటి శేషగిరి రావు, శ్రీహరి, ఏడుకొండలు పాల్గొన్నారు.

## ఉద్యోగాల ప్రక్రియను త్వరగా పూర్తి చేయండి



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** జిల్లాలోని కండలేరు జలాశయం ముంపు బాధితులకు సం బంధించి ఉద్యోగాల కల్పన ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధ ర్ బాబు ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరు వారి క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కండలేరు జలాశయం ముంపు బాధితుల ఉద్యో గాలకు సంబం ధించి చేపట్టిన కార్యాచరణ, పునరావాస వివరాలను కలెక్టర్‌కు కమిటీ సభ్యులు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాటా ్లడుతు ప్రభుత్వ నిబంధనల మేరకు భర్తీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. ఈ సమావే శంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డీఆర్‌వో వెంకట నా రా య ం ణ మ్మ, తెలుగుగంగ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ హరినారాయణరెడ్డి, కలె క్టరేట్ ఏవో షఫీ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు నగరంలో... నెల్లూరు క్రైమ్,
సంతపేట, దర్గామిట్ట,బారకాసు,
కొండాపురం మండలంకు విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031